# ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి
# అధికారులు మిషన్ మోడ్‌లో పనిచేయాలి

◆ జిల్లా కలెక్టర్ వెంకట మురళి



**నవభూమి – బాపట్ల :** ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి అధికారులు మిషన్ మోడ్‌లో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మార్గ నిర్దేశం చేశారు.బి డబ్ల్యు ఎస్ ఎం (డిస్ట్రక్ట్ వాటర్ శానిటేషన్ మిషన్) జిల్లా స్థాయి కమిటీ తొలి సమావేశం కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది.కమిటీకి కన్వీనర్‌గా ఆర్‌డబ్ల్యుఎస్‌ఎస్‌ఈ వ్యవహరించగా మరో 14 శాఖల జిల్లా అధికారులు కమిటీలో సభ్యులుగా ఉన్నట్లు కలెక్టర్ ప్రకటించారు.కుళాయి కనెక్షన్‌లతో స్వచ్ఛమైన నీటిని ప్రతి ఇంటికి అందించడమే లక్ష్యమన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు పక్కాగా జరిగేలా చూడాల్సిన బాధ్యత కమిటీదేనని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించడం, వ్యక్తిగత మరుగుదొడ్లు,సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం పకడ్బందీగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత కమిటీపై ఉందని కలెక్టర్ తెలిపారు.అభివృద్ధి చెందిన దేశాలలో మాదిరిగా బాపట్ల జిల్లాను ముందుకు తీసుకువెళ్లాలన్నారు.బాపట్ల జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 3.64 లక్షల గృహాలు ఉండగా,1.48 లక్షల గృహాలకు కుళాయిలు బిగించినట్లు తెలిపారు.మిగిలిన 2.16 లక్షల గృహాలకు కనెక్షన్లు ఇవ్వలేదన్నారు.ప్రతి ఇంటికి 55 లీటర్ల స్వచ్ఛమైన తాగునీరు అందించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. జలజీవన్ మిషన్ కింద జిల్లాకు మంజూరైన పనులలో పెండిరగ్ పనులు 994 చేపట్టడానికి అనుమతి పొందాల్సి ఉందన్నారు.రూ.587 కోట్ల నిధులతో పనులు ప్రారంభించడానికి ప్రభుత్వం నుంచి తిరిగి అనుమతి పొందేలా నివేదించాలన్నారు.బాపట్ల జిల్లాలో 960 అవాస ప్రాంతాలుండగా అందులో 369 పిడబ్ల్యూఎస్ పథకాలు, 25 సిపి డబ్ల్యూ ఎస్ పథకాలు, 5,083 చేతి పంపులు మనుగడలో ఉన్నాయన్నారు.సిపిడబ్ల్యూ పథకాల నిర్వహణ,మరమ్మతులకు రూ.6.9 కోట్లు నిధులు కావాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు కలెక్టర్ ప్రకటించారు.జిల్లా పరిషత్ నిధులతో పనులు చేపట్టాలన్నారు.చీరాల వేటపాలెం మండలాలలో నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.160 కోట్ల నిధులు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలన్నారు. జనజీవన్ మిషన్ కింద పెండిరగ్ పనులన్నీ మంజూరు కొరకు ప్రభుత్వానికి నివేదించాలని తీర్మానించినట్లు తెలిపారు.వ్యక్తిగత,సామాజిక మరుగుదొడ్ల నిర్మాణాలలో అధికారులు లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్.జె వెంకట మురళి తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలు,వసతి గృహాలు,రెసిడెన్షియల్, ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలోనూ సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.గ్రామాలన్నింటిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించేలా చూడాలన్నారు.చెత్త నుంచి సంపద సృష్టించడంపై అధికారులు దృష్టి సారించాలన్నారు.చెత్త సంపద కేంద్రాల నిర్వహణ బాగుండాలన్నారు.మురికినీటి వ్యవస్థ నిర్వహణకు ఒక వ్యక్తి కొరకు రూ.625లు చొప్పున కేంద్ర ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తుందన్నారు.మురుగు కాల్వలలో పూడికతీత తొలగించి, మురికి నీటి వ్యవస్థను సరి చేయాలన్నారు.నవంబర్ 19 నుంచి డిసెంబర్ 5వ తేదీ వరకు వ్యక్తిగత మరుగుదొడ్లు,సామాజిక మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసు కోవాలన్నారు. డిసెంబర్ 5 నుంచి 9వ తేదీ వరకు పరిశుభ్రమైన మరుగుదొడ్లను గుర్తించి నిర్వ హణ,పర్యవేక్షణపై అవార్డులు ప్రదానం చేస్తా మన్నారు.మరుగు కాల్వల వ్యవస్థ సమర్థంగా నిర్వహించేలా చూడడం కమిటీ ముఖ్య ఉద్దేశం అన్నారు. పాఠశాలలలో మరుగుదొడ్లు లేకపోతే తక్షణమే నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు, వైద్యశాలలలో సామాజిక మరుగుదొడ్లు లేకపోతే తక్షణమే ప్రతిపాదనలు పంపి నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు .పారిశుద్ధ్య కార్యక్రమాలు మరింత మెరుగుపడేలా పర్యవేక్షణ కొరకు మండల స్థాయి అధికారులతో కమిటీలు వేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ ఆం ˉడబ్ల్యుఎస్ ఎస్‌ఈ అనంతరాజు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.









# పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించే పనులు
# ప్రారంభించండి

◆ అసెంబ్లీలో రాప్తాడు రైతుల ఆవేదనను వినిపించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

◆ పీఏబీఆర్ కుడికాలువ ద్వారా 53 చెరువులకు నీరు అందించాలి

◆ సభ దృష్టికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం నవంబర్ 19 నవభూమి :** గత ఐదేళ్లుగా రాప్తాడు నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీ దృష్టికి తీసుకొచ్చారు. మంగళవారం ఆమె అసెంబ్లీలో పేరూరు ప్రాజెక్టుతో పాటు పీఏబీఆర్ పరిధిలోని రైతులు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. పెన్నా నదిపై సుమారు 66 ఏళ్ల క్రితం పేరూరు ప్రాజెక్టు నిర్మించారని.. ఆ రోజుల్లోనే 1.08 టీఎంసీల కెపాసిటీతో, ఒకకోటి 69 లక్షల రూపాయలు వెచ్చించి రిజర్వాయర్ నిర్మించారని గుర్తు చేశారు. అయితే రిజర్వాయర్ నిర్మించి 66 ఏళ్ళు పూర్తయినా.. ఇప్పటివరకు కనీసం 16 సార్లు కూడా పూర్తిస్థాయిలో నీరు రాలేదన్నారు. 2012 సంవత్సరంలో అప్పటి ప్రతిపక్ష నేత హెూదాలో చంద్రబాబు పాదయాత్ర చేస్తున్న సమయంలో పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా జలాలు ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. 2012లో ఇచ్చిన హామీ ప్రకారం 804 కోట్ల రూపాయలతో హంద్రీనీవా నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టారన్నారు. ఇందుకోసం 54 కిలోమీటర్ల మేర కాలువ, నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్లు, సోమరవాండ్లపల్లి, పుట్ట కనుమ రిజర్వాయర్లు నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ఇందుకోసం 2000 ఎకరాలు భూమి కూడా సేకరించేందుకు చర్యలు చేపట్టారన్నారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వెయ్యి ఎకరాలు ఇచ్చారన్నారు. అయితే ఇందులో కేవలం 95 ఎకరాలకు మాత్రం కేవలం ఐదు కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించారన్నారు. కానీ ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేతకానితనం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రతిపాదించిన ప్రాజెక్టులు నిర్మించకుండా కొత్త డిజైన్లు తీసుకొచ్చారన్నారు. కనీసం ఒక్క ఎకరా కూడా భూమి సేకరించలేదని విమర్శలు చేశారు. భూములు ఇచ్చిన రైతులు ఐదేళ్లపాటు పంటను కూడా కోల్పోయారన్నారు. వర్షం వల్ల ప్రాజెక్టుకు నీరు చేరితే... దిగువ ప్రాంతాలకు విడుదల చేసేందుకు గేట్లను ఎత్తే క్రమంలో మూడు గేట్లు విరగ్గొట్టారని దానివలన నీరంతా ఏరు పాలైందన్నారు. నేటికీ ఇక్కడ భూములు ఇచ్చిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేరూరు ప్రాజెక్టుకు నీరు వస్తుందన్న ఆశలతో ఉన్నారన్నారు. అందుకే ప్రస్తుత ధర ప్రకారం భూములు ఇచ్చిన రైతులందరికీ నేటి ధరల ప్రకారం పరిహారం ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మరోవైపు పీఏబీఆర్ కుడికాలువ ద్వారా అనంతపురం జిల్లాలో 29 చెరువులు, శ్రీ సత్యసాయి జిల్లాలో 24 చెరువులు మొత్తం ఉమ్మడి జిల్లాలో 53 చెరువులకు నీరు అందించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇందుకోసం ఐదు నుంచి ఏడు టీఎంసీల నీరు అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఈ ప్రాంత రైతులను దృష్టిలో ఉంచుకొని 5 నుంచి 7 టీఎంసీలు నీటిని పీఏబీఆర్ కుడికాలువకు విడుదల చేయాలని పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు.



## జగన్మోహన్ రెడ్డిని కలిసిన గంగన్నగూడెం వైసీపీ కార్యకర్త శ్రీధర్ బాబు



**దెందులూరు.నవంబరు 19 నవభూమి :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దెందులూరు నియోజకవర్గం లో బలోపేతానికి కృషి చేస్తానని దెందులూరు మండలం గంగన్న గూడెం దళిత సంఘం వైసీపీ కార్యకర్త. గంగన్నగూడెం పంచాయతీ తొమ్మిదవ వార్డ్ మెంబర్ శ్రీధర్ బాబు తెలిపారు.తాడేపల్లి లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.గెలిసిన ఓడినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ని వదిలే ప్రసక్తే లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని జగన్ మోహన్ రెడ్డి కి గంగన్నగూడెం పంచాయతీ వార్డు మెంబర్ శ్రీధర్ తెలిపారు.

## టిడిపి కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మోక్షం

### దెందులూరు -పంగిడిగూడెం-జోగన్నపాలెం-మలక చర్ల-గోపన్నపాలెంతోపాటు రోడ్లకు మోక్షం




**దెందులూరు నవంబర్ 19 నవభూమి :** ప్రజలు రోడ్లు సక్రమంగా లేక ప్రయాణాలు చేయాలంటే ప్రజలు భయపడే వారు. కానీ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గుంతల రోడ్లు పోయి మామూలు రోడ్లు వస్తూ ఉన్నాయి. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ నియోజవర్గ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పట్టుదలతో దెందులూరు నియోజకవర్గం లో 8 కోట్ల రూపాయలతో రోడ్ల ప్యాచ్ వర్క్ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు యుద్ధ ప్రాతిపదికన అన్ని రోడ్ల పనులను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దగ్గరుండి ప్రారంభించారు. నిర్మాణ పనులను సైతం రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ జాన్ మోషే. ఈఈ వై వి కిషోర్ బాపూజీ . డీ ఈ ఎం గోవింద మోహన్ . ఆర్ అండ్ బి ఏ ఈ మద్దాల శేషు కుమార్ లు పనులను దగ్గరుండి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పర్యవేక్షిస్తున్నారు. ఒకపక్క ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి సైతం పనులను పర్యవేక్షిస్తున్నారు. నాణ్యత ప్రమాణాలతో రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## రోడ్డున్నా.. బస్సులు తిరగవన్నా..!

**పెద్దమండ్యం-నవభూమి :** పెద్దమం డ్యం మండలంలో అధికంగా గిరిజన తాండాలు నివ శిస్తున్న బండ్రేవు- గాలివీడు రహదారి ఆర్టీసీ బస్సు లు నడవడంలేదంటూ తాండావాసులు వాపోతు న్నారు. రోడ్డు మార్గం బాగా ఉన్నప్పటికి బస్సులు రాకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి వేలాది రూపాయలు ఖర్చుచేయాల్సివస్తోందంటున్నా రు. మండలంలోని బండ్రేవు, అవికేనాయక్ తాండ, ధేనేనాయక్‌తాండ, తుమ్మలవంకతాండ, దేవ ళం తాండ, దిగువపల్లి గ్రామ ప్రజలతో పాటు గాలి వీడు మండల ప్రజలు అత్యవసర వైద్య సేవల కోసం వెళ్లాలంటే పలు ఇబ్బందులు పడుతున్నారు. ఏదైనా పనుల నిమిత్తం పెద్దమండ్యం, మదనపల్లి, తంబళ్లపల్లికు వెళ్లాలంటే 6 కిలో మీటర్లు నడిచి వెళ్లి బండ్రేవుకు ఆటోలలో చేరుకోవాలని ఇందుకు రూ. 100 నుంచి రూ. 150 చెల్లించాల్సి వస్తోందని వాపో యారు. బండ్రేవు నుంచి నేరుగా మదనపల్లి వెళ్లడా నికి ఆర్టీసీ బస్సులు కానీ ఆటోలు లేవని వారు తెలిపారు.

### జిల్లాలో అన్ని ప్రాంతాల ప్రజలకు బస్సు సౌకర్యం

# కల్పించే విధంగా కృషి చేస్తా

- అందరి సహకారంతో ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపిస్తా
- ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి



**నెల్లూరు,నవంబర్ 19,(నవభూమి) :** రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న ఈనాటికి కూడా నెల్లూరు జిల్లాలో పలు ప్రాంతాల ప్రజలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని.. మంత్రులు,ఎమ్మెల్యేల సూచనలు సలహాలతో ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా తన వంతు కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు,ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి పేర్కొన్నారు.నగరంలోని రామ్మూర్తి నగర్ ప్రాంతంలో ఉన్న భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు,ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రైవేట్ రంగ సంస్థలను గత ప్రభుత్వం నిర్వర్యం చేసిందని ఆరోపించారు.గత ప్రభుత్వం రాష్ట్రంలో రోడ్లను మరమ్మతులు చేయకపోవడంతో వ్యాపారస్తులు, ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని,అలాగే ఆర్టీసీ ఎంతో నష్టపోయిందని మండిపడ్డారు. ఆర్టీసీలో ఉన్న ఉద్యోగుల కార్మికుల పెన్షన్ల సమస్యలను కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.ఆర్టీసీలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు,ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు,అందరి సహకారంతో ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.ఆర్టీసీ అభ్యున్నతికి, ఉద్యోగులు,కార్మికులు,సమస్యల పరిష్కారానికి,తనకు పరిచయం ఉన్న కేంద్ర మంత్రులు,మాజీ మంత్రులతో సహా ఇక్కడికి తీసుకొని వచ్చి వారి సహాయ సహకారాలతో శక్తి వంచన లేకుండా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నవంబర్ 21వ తేదీన నెల్లూరు జిల్లా రీజినల్ నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో తను ప్రమాణ స్వీకారం చేస్తున్నానని.. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణ, మాజీ వైద్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,ఆనం వెంకటరమణారెడ్డి,వేములపాటి అజయ్, పోలంరెడ్డి దినేష్ రెడ్డి లు,పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యదర్శి కంది కట్ల రాజేశ్వరి,మిడతల రమేష్,గడ్డం విజయ్ కుమార్ బైరి శ్రీనివాసులు, మొగరాల సురేష్,మండ్ల ఈశ్వరయ్య,యాకసిరి పనిరాజు,చిలక ప్రవీణ్ కుమార్,అశోక్ నాయుడు, కరణం భాస్కర్,సునీల్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ముని సురేష్,పిడుగు లోకేష్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి గ్రామంలో మరుగుదొడ్లు ఉండేవిధంగా

# ప్రజలందరూ ప్రతిజ్ఞ చేసుకోవాలి

- నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్
- ప్రపంచ టాయిలెట్ దినోత్సవం వాల్ పోస్టులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్





**నెల్లూరు,నవంబర్ 19,(నవభూమి) ::** మరుగుదొడ్లను వినియోగించుకోవడం గ్రామీణ ప్రజల గౌరవాన్ని కాపాడటమే కాకుండా ఆరోగ్యపరంగా పెనుమార్పులకు కారణమవుతుందని,ప్రతి ఇంటిలో,ప్రతి గ్రామంలో మరుగుదొడ్లు ఉండేవిధంగా ప్రజలందరూ ప్రతిజ్ఞ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పేర్కొన్నారు.ప్రపంచ టాయిలెట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా త్రాగునీరు మరియు పారిశుద్ధ్య మిషన్ జిల్లా స్థాయి సభ్యుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఇ వెంకట రమణ కార్యక్రమ ఉద్దేశం గురించి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో, ప్రతి గ్రామంలో మరుగుదొడ్లు ఉండేవిధంగా ప్రజలందరూ ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు. మరుగుదొడ్లను వినియోగించుకోవడం గ్రామీణ ప్రజల గౌరవాన్ని ముఖ్యంగా మహిళల గౌరవాన్ని కాపాడటమే కాకుండా ఆరోగ్యపరంగా వారి జీవితాల్లో పెనుమార్పులకు కారణమవుతుందన్నారు.పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్ కు మరుగుదొడ్ల వినియోగం పునాది లాంటిదన్నారు. ఆరోగ్యంగా బాగుండాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో కలగాలన్నారు. జిల్లాలో బహిరంగ బహిర్భూమికి ఎవరూ వెళ్లకూడదనే లక్ష్యంతో ఉండాలన్నారు.వ్యక్తిగత,సామాజిక మరుగుదొడ్ల వినియోగంపై డిసెంబర్ 10వ తేదీ వరకు జిల్లాలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారుఇప్పటికే నిర్మించి వినియోగంలో లేని వాటిని గుర్తించి,మరమ్మతులు చేసి,ఉపయోగించుకునే విధంగా ప్రజలను చైతన్యపరచాలన్నారు.అదేవిధంగా సామాజిక మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకుని, అందంగా రంగులతో అలంకరించి సక్రమంగా నిర్వహిస్తున్న పంచాయతీలను గుర్తించి ఉత్తమ పురస్కారాలు అందజేస్తామన్నారు. వ్యక్తిగత స్థాయిలో కూడా పురస్కారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన కొందరికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మరుగుదొడ్ల మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో డిపిఒ శ్రీధర్ రెడ్డి,డిఇఒ బాలాజీ రావు,జెడ్పి సిఇఒ మోహన్ రావు,జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి,జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఉమామహేశ్వరి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు



**నవభూమి, కొత్తపేట :** కొత్తపేట మండలంలోఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కె.కాత్యాయని హెచ్చరించారు. మంగళవారం ఆమె స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ గత నెల 11 నుండి ఈ నెల 19 వరకు కొత్తపేట మండలం కొత్తపేట పరిధిలో ఎనిమిది మంది బెల్ట్ షాపుల నిర్వాహకులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 180 ఎంఎల్ 112 మద్యం సీసాలను. స్వాధీనం చేసుకున్నామని ఆమె తెలిపారు. ఎనిమిది మంది మీద కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచామని అన్నారు.కొత్తపేట మండలంలో బెల్ట్ షాపులు ఎవరైనా నిర్వహిస్తే 9440902433 కి తెలియజేయాలని అని సీఐ కాత్యాయని కోరారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

### మేయర్ స్రవంతి జయవర్ధన్



**నెల్లూరు,నవంబర్ 19,(నవభూమి)** ::57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ స్థానిక స్టోన్ హౌస్ పేట ప్రాంతంలోని జిల్లా గ్రంథాలయాన్ని మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రాచీన గ్రంథాలను గ్రంథాలయాల ద్వారా అధ్యయనం చేసి విజ్ఞానాన్ని మహానుభావులు సంపాదించుకొని భారతీయ సంస్కృతి సంప్రదాయాలను తర్వాతి తరాలకు అందించారని తెలిపారు. గ్రంథాలయాల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు తెలుసుకొని విశిష్టమైన పుస్తకాలను గ్రంథాలయాల వేదిక ద్వారా అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ప్రజలందరిలో మేధో సంపత్తి ఎదగాలంటే గ్రంథాలను విశిష్టమైన పుస్తకాల ద్వారా మాత్రమే సాధించగలరని విశ్లేషించారు. ప్రస్తుత కాలంలో ఇంటర్నెట్ ఆధారితంగా అన్ని విషయాలు మొబైల్ ఫోన్ ద్వారా అందుబాటులో ఉన్నప్పటికీ పుస్తకాల పఠనం ప్రాధాన్యతను విద్యార్థులు గుర్తించి తమ తమ రంగాల్లో రాణించేందుకు గ్రంథాలయాలను విరివిగా వాడుకోవాలని ఆకాంక్షించారు. గ్రంథాలయాల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ ఏకాగ్రత ఏర్పడుతుందని మేయర్ వెల్లడించారు. గ్రంథాలయాల వారోత్సవాలను ప్రతి ఏటా నిర్వహించడం అత్యంత ఆదర్శనీయమని మేయర్ నిర్వాహకులను కొనియాడారు.

## ప్రభుత్వ టీచర్ల అసోసియేషన్ ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్



**దెందులూరు నవంబర్ 19 నవభూమి :** ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఏపీఎస్‌టిఏ ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా మాసగిరి శ్రీనివాసరావును నియమించారు .ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్ అసోసి యేషన్ ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సీనియర్ ఉపాధ్యాయ నాయకుడు,దెందులూరు మండలం గోపన్నపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్ గాపని చేయుచున్న మాసగిరి శ్రీనివాసును నియమిస్తూ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ జి.జే.ఎ.స్టీవెన్ ఉత్తర్వులు అందజేశారు, ఈ సందర్భంగా స్టీవెన్ మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయ నాయకుడు, మరియు ఉపాధ్యాయ సమస్యల పట్ల చిత్తశుద్ధి కలిగినటువంటి వ్యక్తి, తెలుగు ఉపాధ్యాయుడుగా కీర్తి ప్రతిష్టలు పొంది, తెలుగు భాషను అభివృద్ధి చేస్తున్న వ్యక్తి, పదవీ విరమణ సన్మాన పత్రాలు వ్రాయుటంలో పేరు ప్రక్షాతలు పొందినటువంటి వ్యక్తి అయినా శ్రీ మాసగిరి శ్రీనివాస్ నూతనంగా ఏర్పాటు చేయబడిన స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీ ఎస్ టి ఏ ) వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాటి వెంకటరమణ, తోట ప్రసాద్, గౌరవ అధ్యక్షులు వర్ల గంధర్వరావు, మొదలగు వారు మాస గిరి శ్రీనివాస కు అభినందనలు తెలియజేశారు.

## ప్రతి ఖాతాదారుడు ఆధార్ సీడింగ్ చేయించుకోవాలి

**వల్లూరు-నవభూమి:**ప్రతి ఖాతాదారుడు తన ఖాతాకు సంబంధించి ఎనపీసీఐ లింకును, ఆధార్ సీడింగ్‌లను తప్పనిసరిగా చేయించుకోవాలని, అలా చేయించుకుంటేనే ప్రభుత్వ పథకాలు నేరుగా ఖాతాల్లోకి జమ అవుతాయని ప్రొ ద్దుటూరు సౌత సబ్ డివిజనల్ ఇనస్పెక్టర్ సుశీల్‌కుమార్ అన్నారు. ఆదివారం వల్లూరులోని పోస్టాఫీసులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఖాతాదారుడు బ్యాంకుకు సంబంధించి ఆధార్ సీడింగ్, ఎనపీసీఐ లింకు ఉందో,

## అక్రమ నిర్మాణాలు,అక్రమ కట్టడాలను గుర్తించి చర్యలు తీసుకోండి

- ◆ చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తే.. శాఖపరమైన చర్యలు తప్పవు
- ◆ నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ







**నెల్లూరు,నవంబర్ 19,(నవభూమి)** ::నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించే చేపట్టిన భవన నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ సూర్య తేజ హెచ్చరించారు.పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 7వ డివిజన్ లక్ష్మీపురం పరిసర ప్రాంతాల్లో కమిషనర్ మంగళవారం పర్యటించారు.ఈ సందర్భంగా రోడ్డుపై భవన నిర్మాణ సామాగ్రిని ఉంచి రాకపోకలకు అడ్డంకిగా నిర్మాణంలో ఉన్న ఒక భవనాన్ని గుర్తించి యజమానులకు జరిమానా విధించాలని ఆదేశించారు.రోడ్లను ఆక్రమిస్తూ ప్రజా మార్గాలకు అంతరాయం కలిగించే భవన నిర్మాణ సామాగ్రిని నోటీసులు అందజేసి తొలగించాలని కమిషనర్ ప్లానింగ్ విభాగం అధికారులను ఆదేశించారు.అనంతరం స్థానిక ఆత్మకూరు బస్టాండ్ పూల మార్కెట్ ప్రాంగణాన్ని కమిషనర్ తనిఖీ చేశారు. ప్రతి ఒక్క దుకాణదారు తడి పొడి చెత్తను విడివిడిగా సేకరించి వాహనాలకు అందజేయాలని సూచించారు.స్థానిక ఆత్మకూరు బస్టాండ్ డిపో ప్రాంగణాన్ని పరిశీలించి డిపో మేనేజర్ తో ప్రత్యక్షంగా మాట్లాడారు.డిపో ప్రాంగణం మొత్తాన్ని క్రమం తప్పకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.పర్యటనలో భాగంగా స్థానిక హరనాథపురం లోని మురుగు నీటి శుద్ధి కేంద్రం పనితీరును అధికారులతో కలిసి పరిశీలించారు. చిల్డ్రన్స్ పార్కు సమీపములో నూతనంగా నిర్మించిన భవనంలో ఏర్పాటుచేసిన ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రి నిర్వాహకులు నగరపాలక సంస్థ నుండి అవసరమైన అనుమతులు,ట్రేడ్ లైసెన్సును పొందకుండా గత ఐదు నెలలుగా ఆస్తి పన్ను కూడా చెల్లించకుండా ఉండటాన్ని కమిషనర్ గుర్తించారు. భవన నిర్మాణం మొత్తం పట్టణ ప్రణాళిక విభాగం నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు గుర్తించి తక్షణమే నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య శాఖాధికారితో ఫోన్లో మాట్లాడి అనుమతులకు విరుద్ధంగా నడుస్తున్న ఆసుపత్రి పై తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ నిర్దేశించారు.ఆకస్మిక తనిఖీలను నగరవ్యాప్తంగా చేపట్టి స్పెషల్ డ్రైవ్ ద్వారా అక్రమ నిర్మాణాలు అక్రమ కట్టడాలను గుర్తించి సంబంధిత అధికారులు సిబ్బందిపై సైతం శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఇరామ్మోహన్ రావు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య,డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,రెవెన్యూ విభాగం,పట్టణ ప్రణాళిక విభాగం,శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది,సచివాలయ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేర్లను ఎస్టీ జాబితాలో చేర్చేలా ప్రత్యేక చర్యలు తీసుకోండి

- ◆ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- ◆ వడ్డే ఓబన్న జయంతి వేడుకలు రాష్ట్ర పండుగగా గుర్తించండి



**అనంతపురం నవంబర్ 19 నవభూమి :**రాష్ట్రంలో ఉన్న లక్షలాది జనాభా కలిగిన వడ్డెర్ల ప్రధాన సమస్య ఎస్టి జాబితాలోకి చేర్చాలని కొన్ని ఏళ్లుగా కోరుతున్న ప్రధాన సమస్య అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రస్తావించారు. శాసనసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో వడ్డెర్ల ప్రధాన సమస్యలపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వడ్డెర్లను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని అప్పట్లో సత్యపాల్ కమిటీ వేసి వారిని ఎస్టీ జాబితాలోకి చేర్చే విధంగా అప్పటి అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిణీ విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వడ్డేర్ల చిరకాల స్వప్నం అయిన ఎస్టీ జాబితాను పూర్తిగా పక్కన పెట్టిందని తెలిపారు. అప్పటి టిడిపి ప్రభుత్వం అసెంబ్లీ ద్వారా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపిన వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చెలా వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదం పొందేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి వారికి న్యాయం చేయాలని సభ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు.స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర హక్కుల కోసం పోరాడిన వీరుడు వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రభుత్వం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వడ్డెర్ల హక్కుల కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధుడు ఆరాధ్య దైవం కొలిచే వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రభుత్వం నిర్వహిస్తే వడ్డెర జాతి జీవితాంతం కూటమి ప్రభుత్వానికి ,ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ,ప్రధాని నరేంద్ర మోడీ ని గుర్తు పెట్టుకుంటారని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం వాల్మికుల దైవం వాల్మీకి మహర్షి జయంతిని ,కురబలకు కనకదాస జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అలాగే వడ్డెర్ల దైవంగా భావించే వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించే విధంగా చూడాలని సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు క్వారీలో పనిచేసే వడ్డేర్ల కు రాష్ట్రంలో ఉన్న క్వారీల్లో 25 శాతం క్వారీలను ఈ వర్గానికి కేటాయించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.

## రెవెన్యూ సమస్యలపైనే అధిక ఫిర్యాదులు

**మదనపల్లె-నవభూమి :** మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో నిర్వ హించిన గ్రీవెన్సడేలో రెవెన్యూశాఖకు సం బంధించిన సమస్యలే అధికంగా వచ్చా యి. సోమవారం సబ్‌కలెక్టర్ మేఘస్వ రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్సడే లో డివిజనలోని 11 మండలాల నుంచి ప్రజలు వచ్చి వినతులు అందజేశారు. వాల్మీకిపురం మండలం ఓబులంపల్లె నుం చి నిమ్మనపల్లె రోడ్డు వరకు ఉన్న పశువులమంద భూమిని కొందరు ఆక్రమిం చుకున్నారని, రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని ఆర్.ఎల్లారెడ్డి సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మదనపల్లె మండలం బసినికొండ గ్రామంలో తనకు మంజూరు చేసిన స్థలంలో పునాదులు వేశానని, గత వైసీపీ నాయకులు ఆ స్థలాన్ని కబ్జా చేశారని విచారించి తనకు న్యాయం చేయాలని ఇ.రామచంద్ర అర్జీ అందించారు. మదనపల్లె మండలం సీటీఎం క్రాస్‌రోడ్డు పంచాయతీలో కొందరు రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకుని ఇళ్ల నిర్మాణం చేపట్టారని, తమ ఇళ్లకు దారి లేకుండా చేశారని పఠాన ఖాదర్ సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఎక్కువగా పాసుపుస్తకాలు మంజూరు చేయా లని, కొందరు రెవెన్యూ అధికారులు రికార్డులు తారుమారు చేసి తమ పేరు మీద ఉన్న పాసుపుస్తకాలను ఇతరుల పేర బదిలీ చేశారని, అడంగల్, సర్వే సమస్యలు తదితరాల మీద మొత్తం 76 మంది సబ్‌కలెక్టర్‌కు వినతులు అందజేశారు. మండలస్థాయిలో భూ సమస్యలపై..మదనపల్లె అర్బన, స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్సడేలో అధికంగా భూసమస్యలపైనే ఫిర్యాదులు వచ్చాయని తహ సీల్దార్ ఖాజాబీ తెలిపారు. ఇవి క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులచే పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. రైతులకు సమస్యలు లేకుండా వెంటనే పరిష్కరించడానికి చర్యలు చేపడతామన్నారు. చాలా వరకు గతంలో ఇళ్లపట్టాలు ఇచ్చిన ఇంటి స్థలాల విషయంగా మరొకరు అక్రమించారని ఫిర్యాదు అందుతున్నట్లు తెలిపారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసం అందరు పనిచేయాలి



**దెందులూరు నవంబర్ 19 నవభూమి** : భారతదేశంలోనే మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధానమంత్రి. భారతరత్న అవార్డు గ్రహీత లెనిన్ శాంతి బహుమతిని పొందిన స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ దేశం కోసం చేసిన సేవలు ప్రజలు మరువలేరని దెందులూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఇంచార్జ్ ఆలపాటి నరసింహమూర్తి అన్నారు. మంగళవారం దెందులూరు నియోజ కవర్గంలోని మండూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ భారతదేశ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదిన సందర్భంగా ఆమె చిత్రపటానికి దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు ఆలపాటి ఆర్వి చౌదరిలతో కలిసి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలసి నివాళులర్పించారు. దేశం కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలను ఆలపాటి నరసింహమూర్తి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ప్రతిభ అవార్డులతో పాటు మానవత సంస్థ రూ.9000 ఆర్థిక సాయం



**దెందులూరు.నవంబరు 19 నవభూమి :** స్వచ్ఛంద సేవా సంస్థ మానవత మరోసారి మానవత్వాన్ని చాటుకున్న వైనిమిది. బాపులపాడు హైస్కూల్లో 6 .7 .8 .9 తరగతుల విద్యార్థులకు మానవతా సంస్థ రాష్ట్ర కన్వీనర్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు. ఎంఈఓ రాంబాబు విద్యార్థులకు స్థానిక మానవత నాయకులతో కలిసి ?9,000 నగదును ప్రతిభ అవార్డులను విద్యార్థులకు అందజేశారు. అనంతరం మారుబోయిన కోటేశ్వరరావు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తోట వెంకట నాగేశ్వరరావు. ఎంఈఓ రాంబాబు సింగ్ లలిత కామేశ్వరి జయ రామచంద్రరావు గణేష్ ప్రభాకర్ రావు రాజేశ్వరరావు ఉన్నారు.

## ఎటపాక మండలం నూతన ఎంపీడీవో ప్రేమ్ సాగర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీటీసీ సర్పంచ్

### గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి



**ఎటపాక నవభూమి న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన ఇప్రేమ్ సాగర్ ని, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి,పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గతంలో ఇప్రేమ్ సాగర్ కూనవరం మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహించిప్రస్తుతం ఎటపాక మండలం ఎంపీడీవోగా పూర్తిస్థాయి బాధ్యతలను చేపట్టియున్నారు.ఎటపాక మండలంలో ఉన్న సమస్యలను పూర్తిస్థాయిలో రూపుమాపి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విదేశాల్లోనూ చేనేత ఎగ్జిబిషన్లు

- అసెంబ్లీలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- చేనేతకు చంద్రబాబు పాలన ఎప్పుడూ స్వర్ణయుగమే
- 50 ఏళ్లకు చేనేత కార్మికులకు రూ.4 వేల పెన్షన్లు
- త్వరలో 2 వీవర్ శాలల ఏర్పాటు
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్



**అనంతపురం బ్యూరో నవంబర్ 19 నవభూమి :**చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచుతూ, నేతన్నలకు 365 రోజులు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర చేనేత,జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. చేనేత వస్త్రాల మార్కెటింగ్ కల్పించడంలో భాగంగా ఇతర రాష్ట్రాలతో పాటు విదేశాల్లోనూ చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నామన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం చేనేత పరిశ్రమ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై పలువురు సభ్యుల అడిగిన ప్రశ్నలకు మంత్రి సవిత సమాధానమిచ్చారు. జగన్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలతో పాటు చేనేత రంగం కూడా పూర్తిగా నిర్వీర్యమైపోయిందన్నారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించకపోవడంతో పాటు నేతన్న సంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. దీంతో ఎందరో చేనేత కార్మికులు బలవర్మరణాలకు పాల్పడ్డారన్నారు. రోజు రోజుకూ పెరిగిపోతున్న పెట్టుబడుల వ్యయం, అమ్మకాల్లేక చేనేత వస్త్రాలు గుట్టగుట్టలుగా పేరుకపోవడంతో పాటు చేసిన అప్పులుతీర్చలేక నేతలన్న ఆత్మహత్యలకు పాల్పడరాన్నారు. యువగళం పాదయాత్రలో లోకేశ్, బస్సు యాత్ర చేపట్టిన సీఎం చంద్రబాబు నేతన్నల కష్టాలను స్వయంగా చూశారన్నారు. ఆనాడే నేతన్నలను ఆదుకుంటామని, గౌరవప్రదమైన జీవనం కొనసాగించేలా ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు.చంద్రబాబు పాలన ఎప్పుడూ నేతన్నలకు స్వర్ణయుగమే.2014లో రాష్ట్రం విడిపోయి అప్పుల్లో ఉన్నా నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేనేత పరిశ్రమకు ఎంతో ప్రాధాన్యమిచ్చారని మంత్రి సవిత వెల్లడించారు. చేనేత రంగ అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. పావలా వడ్డీతో వడ్డీపై రాయితీ ఇచ్చామన్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలకు ఆప్కో ద్వారా 20 నుంచి 30 శాతం ప్రత్యేక రిబేట్ ఇచ్చామన్నారు. త్రిఫ్ట్ పథకంతో నూలు, రంగుల, రసాయినా కొనుగోలుపై 40 శాతం అందజేశామన్నారు. చేనేత సహకార రంగాలకు మార్కెటింగ్ ప్రోత్సాహం కూడా అందించామన్నారు. పవర్ లూమ్ యూనిట్లకు 50 శాతం టారిఫ్ రాయితీ అందించామన్నారు. నేతన్నలకు అన్యాయం చేసిన జగన్ 2019 తరవాత వచ్చిన జగన్...నేతన్నలకు తీవ్ర మోసం చేశాడన్నారు. నా నేతన్నలు... నా బడుగు బలహీన వర్గాలు.. అని చెప్పి వారిచేత ఓట్లేసుకుని రోడ్డునపడేసి...ప్యాలెస్ లు, బంగ్లాలు కట్టుకున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. 2014-19లో తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నీ జగన్ నిలపేశాడన్నారు. నేతన్న నేస్తం పథకం కింద కేవలం వైసీపీ కార్యకర్తలకు మాత్రమే బటన్ నొక్కి సాయం చేశాడన్నారు. పోగును వస్త్రంగా మార్చి అమందని మానాన్ని కాపాడుతున్న అర్హులైన నేతన్నలకు మాత్రం జగన్ తీవ్ర అన్యాయం చేశాడని మంత్రి సవిత మండిపడ్డారు.ఎన్నికల హామీల అమలు యువగళం పాదయాత్రలో యువ నాయకుడు, మంత్రి నారా లోకేశ్ స్వయంగా నేతన్న కష్టాలు చూసి చలించిపోయారు. తీవ్ర కష్టాల్లో ఉన్న నేతన్నలకు ఆదుకోవాలన్న సదుద్దేశంతో మంగళగిరిలో వీవర్ శాల ను ఏర్పాటు చేశారన్నారు. ఆ వీవర్ శాల ద్వారా నేతన్నలకు 365 రోజులూ పని కల్పిస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాటి నుంచి నేతన్నలకు ఆదుకునేలా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన అన్ని హామీలను నెరవేర్చుతూ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. చేనేత కార్మికులకు 50 ఏళ్లకే రూ.4 వేల చొప్పున వృద్ధాప్యపు పెన్షన్లు అందజేస్తున్నాన్నారు. త్రిఫ్ట్ ఫండ్, వీవర్స్ ముద్ర పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పవర్ లూమ్ యూనిట్లకు 50 శాతం రాయితీ అందిస్తున్నామన్నారు. నేతన్నల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు అమలు చేయబోతున్నామని తెలిపారు.ఆప్కో షోరూమ్ ల్లో పెరిగిన అమ్మకాలు నేతన్నలకు మేలు కలిగేలా 200 యూనిట్లు, మర మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. నేతన్నలకు ఆరోగ్య బీమా పథకం అమలు చేయబోతున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచే చేనేత బజార్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. విజయవాడలోని చేనేత వస్త్ర ప్రదర్శనను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా వచ్చి ప్రారంభించారని గుర్తు చేశారు. చేనేత పరిశ్రమకు ఎంతో ప్రాధాన్యమిస్తున్నారని, తమకు న్యాయం జరుగుతున్న నమ్మకం చేనేత కార్మికుల్లో ఏర్పడిందన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న ప్రచారంతో అయిదు నెలల్లో ఆప్కో ద్వారా అమ్మకాలు 9.8 శాతం, రెడీ మేడ్ వస్త్రాల అమ్మకాలు(లివరీ సేల్స్) 70 శాతం పెరిగాయని తెలిపారు. త్వరలో సెల్లర్స్ అండ్ బయర్స్ సమావేశం ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి తెలిపారు. ఈ సమావేశం ద్వారా చేనేత వస్త్రాల స్టాకును విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కామర్స్ ద్వారా చేనేత వస్త్రాల విక్రయాలు చేపట్టామని, గడిచిన 6 నెలల్లో రూ.32.50 లక్షల అమ్మకాలు చేశామని మంత్రి వెల్లడించారు. 6 నెలల కాలంలో 3 ఆప్కో షోరూమ్ లు ఏర్పాటు చేశామన్నారు. ఆప్కోలో కస్టమర్లను హ్యాండిచేయడంతో పాటు మార్కెటింగ్ స్కిల్స్ పెరిగడానికి షోరూమ్ మేనేజర్లకు శిక్షణిచ్చామని మంత్రి సవిత వెల్లడించారు.

# లక్ష్యాల సాధనకు సరైన ప్రణాళికతో ముందుకు సాగాలి

- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**నవభూమి -బాపట్ల :** ఎంచుకున్న లక్ష్యాల సాధనకు సరైన ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి విద్యార్థులకు సూచించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని పోలీస్ సిబ్బందికి,వివిధ కళాశాలు,పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలగా నిలిచిన వారికి మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ నగదు బహుమతులను, ధృవపత్రాలను అందజేశారు. విజేతలకు ప్రథమ బహుమతికి రూ.5,000,ద్వితీయ బహుమతి రూ.3,000,తృతీయ బహుమతి రూ.2,000 నగదు బహుకరించారు.పోలీస్ సిబ్బందిలో విజేతలు బాపట్ల ఐటీ కోర్ విభాగంలో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఐ.కీర్తి ప్రథమ బహుమతి సాధించారు.వేమూరు పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్.గాస్పెల్ జ్యోతి ద్వితీయ బహుమతి సాధించారు. కారంచేడు పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎమ్.నాగతులసి తృతీయ బహుమతి సాధించారు.పాఠశాల కళాశాల విద్యార్థులలో విజేతలు వేమూరు మండలం పెరవలి గ్రామంలోని సిబిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థిని బండారు ధను శ్రీ ప్రథమ బహుమతి సాధించారు.చీరాల కొత్త పేటలోని బి.ఆర్.కె హైస్కూల్ విద్యార్థి ఎన్.లక్ష్మి సాయి రాహుల్ ద్వితీయ బహుమతి సాధించారు.మార్టూరులోని శ్రీ శ్రీనివాస హైస్కూల్ విద్యార్థిని పి.సాయి కీర్తి తృతీయ బహుమతి సాధించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అక్టోబర్ 21 నుండి 31 వ తేది వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు. నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటి సాధనకు సరైన ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకొని మంచి గుర్తింపు పొంది సమాజానికి, తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తేవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేయిర్ ఆర్.ఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



# అమలాపురంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**అమలాపురం,నవంబర్19. (నవభూమి ప్రతినిధి) :** మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ మరియు అమలాపురం నియోజకవర్గం ఇన్చార్జ్ అయితాబత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. తొలుత అమలాపురం హై స్కూల్ సెంటర్లో ఇందిరా గాంధీ విగ్రహానికి పలువురు నాయకులు పోలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 75 సంవత్సరాల భారతావనికి మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అని, ఆమె 49 ఏళ్ల వయసులోనే పదవి బాధ్యతలు స్వీకరించారని, ప్రధానిగా ఆమె దేశానికి చేసిన సేవలు. ఒక మహిళగా ప్రపంచ స్థాయి నేతలతో పోటీపడి దేశాన్ని పాలించిన రాజనీతిజ్ఞురాలు సహాసోపేత నిర్ణయాలు తీసుకోవటానికి ఆమె దిట్ట అని ఇందిరమ్మ తన పాలన కాలంలో ఎన్నో సంస్కరణ చేశారని, బిజెపి స్వర్గీయ మాజీ ప్రధాని అటల్ బీహార్ వాచ్ పేయి ఇందిరమ్మను దుర్గాదేవిగా అభివర్ణించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో . పీసీసీ ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్ పిసిసి అధికార ప్రతినిధి ముషిణి రామకృష్ణారావు, ఎఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, జిల్లా సెక్రెటరీ నిమ్మకాయల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి రాజేంద్ర బాబు, ఎ పి స్టేట్ ఓ బి సి కో ఆర్డినేటర్ బి. ఏ. జె. డబ్ల్యూ. రెడ్డి బాబు, మహిళా నాయకురాలు మహబూబ్ షకిలా, మండల అధ్యక్షులు సాధనాల చిన్న సత్యనారాయణ, ముల్లేటి వెంకటేశ్వరరావు, రక్కాల సత్యనారాయణ, వస్తా బాబు, అరిగెల శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు ఇచ్చి, పిజిటిలను ఏర్పాటు చేయాలి

### అసెంబ్లీ సమావేశంలో గళం విప్పిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్



**నెల్లూరు,నవంబర్ 19,(నవభూమి) :** ఏపీ శాసనమండలి సమావేశాలలో హైస్కూల్ ప్లస్ లలో ఇంటర్మీడియట్ ను బోధించేందుకు స్కూల్ అసిస్టెంట్ లకు ప్రమోషన్లు ఇచ్చి పూర్తి స్థాయిలో పీజీటీ లను ఏర్పాటు చేయాలని అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గళం విప్పారు.ప్రభుత్వ పాఠశాలలల్లో ఏర్పాటు చేసిన హైస్కూల్ ప్లస్ లు బలోపేతం కావాలంటే.. పేద పిల్లలకు నాణ్యమైన ఇంటర్ మీడియట్ విద్య అందాలంటే... తప్పనిసరిగా పిజిటి హెూదా తో పని చేసే ఫుల్ టైం అధ్యాపకులు అవసరం ఉందని ప్రభుత్వానికి కోరారు.ప్రభుత్వ ఉద్యోగులకు టీడీపీ తమ మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే 23% కంటే తక్కువ లేకుండా ఐఆర్ ని ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కోరారు.

# రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా 21న ప్రమాణ స్వీకారం



**మాడుగుల నవంబర్ 19 నవభూమి :** మాడుగుల నియోజక వర్గం టీడీపీ ఇన్చార్జి , రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి.వీ.జి కుమార్ ఈ నెల 21 వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఆరోజు ఉదయం 10 గంటలకు విజయవాడ పరిధిలో గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ లో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వెల్లడించారు.కావున నియోజక వర్గం లోని కూటమి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

# వరల్డ్ సిఓపిడి డే నవంబర్ 20

◆ డాక్టర్ యశోవర్ధన్ మంగిశెట్టి ◆ కన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ అలర్జీ స్పెషలిస్ట్ కిమ్స్ సవీర



**అనంతపురం నవంబర్ 19 నవభూమి :** ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది సిఓపిడి గురించి అవగాహన లేకుండా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఈ సిఓపిడి వల్ల ఇబ్బంది పడుతున్నవారు ఎవరు ? ఈ వ్యాధి గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.సిఓపిడి అంటే ఏమిటి?క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సిఓపిడి) అనేది ఊపిరితిత్తుల నుండి వాయుప్రసరణకు ఆటంకం కలిగిస్తుంది. అలాగే ఊపిరితిత్తుల పరేన్చైమా (అల్వియోలీ) ,రక్త నాళాల నాశనం/నష్టం కలిగిస్తుంది. ఊపిరితిత్తులు కాలక్రమేణా మరింత దెబ్బతినడంతో, శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. సిఓపిడి అనే పదం దీర్ఘకాలిక బ్రోన్కైటిస్ (బ్రోన్చియల్ ట్యూబ్స్ యొక్క వాపు) ఎంఫిసెమా (గాలి సంచులకు నష్టం) కూడా కలిగి ఉంటుంది.సిఓపిడి ఎంత సాధారణమైనది? ఇది ప్రమాదకరమా?సిఓపిడి ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మరణాలకు మూడవ ప్రధాన కారణం మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో తక్కువ-ఆదాయ దేశాలలో మరణాలు సర్వసాధారణం. ప్రపంచంలో ప్రస్తుతం 384 మిలియన్ల సిఓపిడి కేసులు ఉన్నాయి. రాబోయే సంవత్సరాల్లో సిఓపిడి భారం పెరుగుతుందని అంచనా వేయబడింది. ఏటా దాదాపు 30 లక్షల మంది మరణిస్తున్నారు.“ప్రపంచ సిఓపిడి డే” మరియు దాని థీమ్ ఏమిటి?ప్రతి సంవత్సరం నవంబర్ 3వ బుధవారం ప్రపంచ సిఓపిడి దినోత్సవంగా పాటిస్తారు. ఈ సంవత్సరం ప్రపంచ సిఓపిడి దినోత్సవం యొక్క 2024 థీమ్ “మీ ఊపిరితిత్తుల పనితీరును తెలుసుకోండి.” ప్రపంచ సిఓపిడి దినోత్సవం నవంబర్ 20న జరుగుతుంది. ఈ సంవత్సరం థీమ్ ఊపిరితిత్తుల పనితీరును కొలిచే ప్రాముఖ్యతను హైలైట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది, దీనిని స్పిరోమెట్రీ అని కూడా పిలుస్తారు. స్పిరోమెట్రీ అనేది నిర్ధారణకు ఒక సమగ్ర సాధనం అయినప్పటికీ సిఓపిడి, ఇది జీవితాంతం ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కొలవడానికి కూడా ఉపయోగపడుతుంది.సిఓపిడి ఎవరికి వచ్చే ప్రమాదం ఉంది ?1. సిగరెట్, బీడీ, సిగార్ మరియు గంజాయి వంటి ఏ రకమైన పొగాకు ఉత్పత్తులను ధూమపానం చేయడం,2. వాయు కాలుష్యం,3. బయో మాస్ ఫ్యూయల్ ఎక్స్పోజర్,3. సేంద్రీయ , ధూళి, రసాయన పొగల బారినపడేవారు.సిఓపిడి యొక్క లక్షణాలు ఏమిటి?,కఫం రావడం, శ్వాస ఆడకపోవడం, గురక, ఛాతీ బిగుతు మరియు అలసటతో దగ్గు.సిఓపిడికి చికిత్స ఏమిటి?ఇన్హేల్డ్ థెరపీ అనేది సిఓపిడి చికిత్సకు ఉత్తమ మార్గం, ఎందుకంటే పీల్చే మందులు వ్యాధి ప్రదేశానికి నేరుగా వెళ్తాయి. అందువల్ల, నోటి ద్వారా తీసుకునే మందులతో పోల్చితే అవి దుష్ప్రభావాలు తక్కువగా ఉంటాయి. స్వీయ వైద్యం చేయవద్దు మరియు మీ పల్మోనాలజిస్ట్ సూచించిన మందులను మాత్రమే తీసుకోండి.సిఓపిడిని నిరోధించగలమా?అవును. గోల్డ్ ఇంటర్నేషనల్ మార్గదర్శకాల ప్రకారం, సిఓపిడి అనేది నివారించదగిన చికిత్స చేయగల వ్యాధి.

# ఎస్టీల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంతో ప్రభుత్వ పాలన

◆ జిల్లా కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల-నవభూమి :** ఎస్టీల అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంతో ప్రభుత్వం నిర్విరామంగా పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. చీరాల మండలం ఈపురుపాలెం కాల్వకట్టపై నివాసం ఉంటున్న ఎస్టీ గృహాలను జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు.గిరిజన సంఘం దేవరకొండ రాము ఆధ్వర్యంలో 100 మంది ఎస్టీలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బ్లాంకెట్స్ పంపిణీ కార్యక్రమం కాల్వ కట్టపై జరిగింది.ఎస్టీల అభివృద్ధికి నేను కట్టుబడి ఉన్నానని జిల్లా కలెక్టర్ చెప్పారు.ఎస్టీలు నివాసముంటున్న ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ చలించిపోయారు. ఎస్టీలకు వరాల జల్లు కురిపించారు.ప్రాథమిక అవసరాలు యుద్ధ ప్రాతిపదికన తీరుస్తామని హామీ ఇచ్చారు.కాల్వలో చేపల వేటతో అత్యంత నిరుపేదలుగా జీవనం సాగిస్తున్న వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు.ఆధార్ కార్డులు,రేషన్ కార్డులు,సంక్షేమ పథకాలను వర్తింప చేస్తానని ప్రకటించారు.జాబ్ కార్డులు జారీ చేసి సమీపంలోనే ఉపాధి హామీ పనులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.అంగన్వాడి కేంద్ర ఏర్పాటు చేసి ప్రీ స్కూల్ నిర్వహణ,చిన్నారులకు పౌష్టికాహారం అందుబాటులోకి తెస్తామన్నారు.గర్భిణులకు కొరకు నిరంతరం వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు.ఎస్టీలంతా బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఐ.ప్రకాష్ రావు తెలిపారు.విద్యతోనే చట్టాలు, హక్కులపై అవగాహన వస్తుందన్నారు.తద్వారా వాటిని సాధించుకోవడంలో ప్రశ్నించే తత్వం పెరుగుతుందన్నారు.ఆ దిశగా ఎస్టీలు అడుగులు వేయాలని ఆయన సూచించారు.ఎస్టీలందరికీ ఆధార్ కార్డుల నమోదు ప్రక్రియ చీరాలలో ముమ్మరంగా చేపడుతున్నామని చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఎస్టీలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్.విజయమ్మ,తహసిల్దార్ గోపికృష్ణ,గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల మరమ్మతు పనులను గుత్తేదారులు అశ్రద్ధ వహిస్తే తక్షణమే తొలగించాలి

◆ జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల-నవభూమి :** గుంతల రహిత కార్యక్రమంలో రహదారుల మరమ్మతు పనులను గుత్తేదారులు చేయకపోతే తక్షణమే తొలగించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గుంతల రహిత కార్యక్రమం అమలు తీరుపై ఆర్ అండ్ బి అధికారులతో జిల్లా కలెక్టర్ మంగళవారం సమీక్షించారు.గుంతలు లేని రహదారులపై ప్రజలు సాఫీగా ప్రయాణం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.కోట్ల నిధులు విడుదల చేసిందని కలెక్టర్ తెలిపారు.యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేయాలని ప్రభుత్వం సూచించిందన్నారు. ప్రజా ప్రయోజనాలను విస్మరిస్తే కుదరదన్నారు.ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చినప్పటికీ పనులు చేపట్టకపోవడం ఏమిటని జిల్లా కలెక్టర్ నిలదీశారు.బాపట్ల జిల్లాలో 337 కి.మీ పొడవైన రహదారులపై 67 పనులను గుర్తించినట్లు తెలిపారు.ఇందుకోసం రూ.17.23 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ప్రస్తుతం 12 పనులే ప్రారంభం కావడంపై కలెక్టర్ అసంతృప్తి చెందారు . మరికొన్ని పనులు టెండర్ దశ దాటి గుత్తేదారులకు పనులు అప్పగించినప్పటికీ ప్రారంభం కాలేదన్నారు.టెండర్లు దక్కించుకుని పనులు మొదలు పెట్టకపోతే నోటీసులు జారీ చేయాలన్నారు.నోటీసుల జారీ తదుపరి వారిని తక్షణమే తొలగించాలని ఆదేశించారు.బాపట్ల-గుంటూరు రాష్ట్రీయ రహదారిని జాతీయ రహదారిగా మార్చడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు.అద్దంకి-సంతమాగులూరు రహదారి పనులకు టెండర్లు పిలిచినప్పటికీ గుత్తేదారులు ముందుకురాకపోవడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమంపట్ల అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.గుంతల రహిత మరమ్మతు కార్యక్రమాలను వేగంగా పూర్తి చేయాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఆర్అండ్‌బి డిఈ గీతారాణి, డిఈ అరుణ,ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గాలాయిగూడెంలో అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ మహెూత్సవం



**దెందులూరు నవంబర్ 19 నవభూమి** :మండలంలోని గాలాయగూడెం గ్రామంలో గ్రామానికి చెందిన పూజారి శ్రీనివాసరావు నివాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో భారీ ఎత్తున అరటి డొప్పలు మరియు పలు రకాల పనిముట్లను వాడి అత్యంత పెద్ద శివలింగాన్ని ఏర్పాటు చేసి 16మెట్లతో అయ్యప్ప స్వామి గుడిని ఏర్పాటు చేసి పడిపూజ భజన కార్యక్రమాన్ని గాలయగూడెం గ్రామంలో నిర్వ హించారు. అయ్యప్ప గురు స్వాములు అయ్యప్ప మాలదారులు భజనలు చేసి కర్పూర హారతులు ఇచ్చి భజన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గాలయగూడెంలో గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక లారీలను పట్టుకున్న ఆత్మకూరు పోలీసులు



**ఆత్మకూరు,నవంబర్ 19,(నవభూమి) :** ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై సాయిప్రసాద్, పోలీసు సిబ్బందితో కలసి మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక లారీలను నెల్లూరు పాలెం వద్ద పట్టుకొని కేసు నమోదు చేశారు.ఇసుక రీచ్ నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తెచ్చి ఓ ప్రాంతంలో నిల్వ చేసి అక్కడ నుండి లారీల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న విషయాన్ని తెలుసుకుని వీటిని పట్టుకున్నారు.ఈసందర్భంగా సిఐపోలీస్ సిబ్బందిని అభి నందించారు.ఆత్మకూరు పోలీస్ సర్కిల్ పరిధిలో ప్రభుత్వం నిబంధనలకు ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఎటువంటి అక్రమ రవాణా చేపట్టిన,అసాంఘిక వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ గంగాధర్ హెచ్చరించారు.

# వృద్ధులకు అన్నదానం,పండ్లు పంపిణీ



**నెల్లూరు,నవంబర్ 19,(నవభూమి) :**రత్నమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం నెల్లూరు బాలాజీ నగర్ లోని గీతామయి వృద్ధుల ఆశ్రమం నందు క్రాంతి,వినోద్ కృష్ణన్ ల కుమార్తె అవ్యక్త కృష్ణ 12వ జన్మదినోత్సవం సందర్భంగా మరియు ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రాచపాళెం రఘు,పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు,గీతామయి వృద్ధుల ఆశ్రమం నిర్వాహకులు పాండు,డాక్టర్ ఖాదర్ భాషా,గౌతమ బుద్ధ విహార్ ట్రస్ట్ చైర్మన్ ఆరవ రాయప్ప,సెక్రటరీ దాసరి సుందరం,తదితరులు పాల్గొన్నారు.

# ముషాయిర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్

**కడప-నవభూమి :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కడప పెద్దదర్గా ఉరుసు ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తరపున కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మదనపల్లి టీడీపీ ఎమ్మెల్యే షాజహాన్ కడప పెద్దదర్గాకు చదర్ సమర్పించారు. అయితే సోమవారం పెద్దదర్గాలో నిర్వహించే ముషాయిర కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ప్రతి ఏడాది ముషాయిర కార్యక్రమానికి ఒక అతిథి రావడం ఆనవాయితీగా వస్తోంది. ఈసారి రామ్ చరణ్ వస్తున్నారు.

# ఇంటి నిర్మాణాలకు రూ.5లక్షలు ఇవ్వాలి

**అనంతపురం-నవభూమి** : పెరిగిన ధరల దృష్ట్యా పేదల గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. ఐదు లక్షల ఆర్థిక సాయం చే యాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు పేదలకు ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో వారికి రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు 3సెంట్లు ప్రకారం స్థలాలు ఇవ్వాలని మండలంలోని సోములదొడ్డి పంచాయతీ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోషకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జాఫర్‌తో పాటు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున హాజరై మాట్లాడారు. జగన ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సాయం ఏమాత్రం సరిపోలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో దాటవేత ధోరణి అవలంభిస్తున్నారని విమర్శించారు. మం దలంలోని కందుకూరు, కక్కలపల్లి కాలనీ, కృష్ణంరెడ్డిపల్లి, ఆకుతోటపల్లి, పూలకుంట, అక్కంపల్లి, రుద్రంపేట గ్రామాల్లోని సచివాలయాల్లో కూడా సీపీఐ




నాయకులు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శి శ్రీకాంత, రూరల్ మండలం కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి నరేష్, నగర సహాయ కార్యదర్శి అల్లీపీరా, రామ య్య, వరలక్ష్మి, జిల్లా సమితి సభ్యులు ఈశ్వరయ్య, శాంతి పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడిన తహసీల్దార్లను సస్పెండ్ చేయాలి'

**కడప-నవభూమి** : జిల్లాలో దళితుల భూములను అగ్రవర్ణాల వారికి కట్టబెట్టిన తహసీల్దార్లను వెంటనే సస్పెండ్ చేయాలని మాలమహానాడు జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు రామాంజి ఇమ్మానియేలు, తాళ్లపాక వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ఇం దుకు నిరసనగా సోమవారం ఆర్టీసీ బస్టాండు వద్ద గల అంబేడ్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గం అట్లూరు మండలంలో వందలాది ఎకరాల భూములను అన్యాక్రాం తం చేశారని ఆరోపించారు. ఇందులో భాగంగా ఈశ్వరయ్య అనే తహసీల్దార్‌ను సస్పెండ్ చేశారే కానీ ఆనలైన రద్దు చేయలేదన్నారు. అలాగే ప్రొద్దుటూరు తహసీల్దార్ సాగించిన అవినీతి, అక్రమాలు, ప్రస్తుత అట్లూరు తహసీల్దార్‌గా సేవలందిస్తున్న అధికారిణి సుమారు 250 ఎకరాలను పెత్తందారులకు కట్టబెట్టిన వైనంపై నిప్పులు చెరిగారు. అలాగే మైదుకూరు మండలంలో జరిగిన భూ దోపిడీపై విచారణ చేపట్టాలన్నారు. అంతేకాకుండా చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి, కడప, ఖాజీపేట, తదితర మండలాల



తహసీల్దార్ల భూ అక్రమాలపై సీబీఐచే ఆరా తీయాలన్నారు. లేని పక్షంలో ముఖ్యమంత్రి కార్యాలయం ఎదుట భారీ నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకులు వెంకటరమణ, ఉల్లి కిరణ్, సి.కె. కుమార్, రాయలసీమ అధ్యక్షుడు ఓబులేసు, పి. సుధాకర్ (ఆళ్లగడ్డ) మహిళా నాయకురాలు బి. నిత్యమ్మ, పి. సుజాత తదితరులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ..శంభో శంకర

**కడప-నవభూమి** : కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. శివాలయాలకు భక్తులు పోటెత్తారు. హర హర మహాదేవ.. శంభో శంకర అంటూ శివాలయాలన్నీ భక్తుల శివనామస్మరణతో మార్మో గాయి. తెల్లవారుజాము నుంచే శివాలయాలకు కుటుంబ సమేతంగా జనం హాజరయ్యారు. కార్తీకదీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కడప నగరంలోని మృత్యుంజయకుంటలో వె లసిన మృత్యుంజయేశ్వరస్వామి దేవాలయం, నబీకోట శివాలయం, మోచంపేట శివాలయం, దేవునికడప శివాలయం, గడ్డిబజారులో వెలసిన బాలాజీ ఆలయం భక్తులతో కిటకిటలాడాయి.కార్తీకం.. పరమపవిత్రం. కార్తీక మాసం పరమపవిత్రం. ఈ మాసంలో చేసే ప్రతి పూజ పాపాలను హరించి పుణ్యం ప్రసాదిస్తుందని భక్తుల విశ్వాసం. మూడోసోమవారం సందర్భంగా చెన్నూరు మల్లేశ్వరాయలం, దక్షిణ కాశిగా పేరొందిన శివాలపల్లె కాశీవిశ్వేశ్వరాలయం, ఉప్పరపల్లె నాగలింగేశ్వరాలయం, నాగేశ్వరాలయాల్లో పూజలు చేశారు.వల్లూరు: పుష్పగిరి క్షేత్రంలో కామాక్షి సమేత వైద్యనా?థేశ్వర, రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ సంతాన మల్లేశ్వరులను భక్తులు దర్శించుకున్నారు. భవానీశంకర ఆలయంలో రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు చేశారు. అలాగే భవానీ అమ్మవారిని పండ్లతో సుందరంగా అలంకరించారు. సాయంత్రం మహామంగళహారతి చేపట్టారు. కమలాపురం రూరల్:చదిపిరాళ్ల శివాలయం శివనామస్మరణలతో



మార్మోగింది.ఘనంగా శివపూజ బాలాజీనగర్ కీర్తి ఎనక్లేవ్‌లో హిమలింగానికి శివపూజ ఘనంగా నిర్వహించారు. ఏపీఎసఆర్టీసీ అద్దె బ స్సుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాలగిరి భాస్కర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.శైవక్షేత్రాల్లో కార్తీక శోభ. ఓం నమశ్శివాయ అంటూ భక్తుల నామస్మరణతో శివాలయాలు మారుమోగాయి. ఎర్రంరెడ్డిపల్లె గ్రామంలో వెలసిన హరినారాయుణస్వామి వారి ఆలయంలో జన జాతర తలపిస్తూ ప్రత్యేక దీ పోత్సవాలు జరిగాయి. ఆలయ అర్చకులు హరినారాయణస్వామికి ఏకరుద్రాభిషేకాలు, బిల్వార్చనలు పూజలు అందుకున్నా రు. అలాగే పులివెందుల పట్టణంలోని పలు ఆలయాల్లో కార్తీక శోభ సంతరించుకుంది.

# ఘనంగా కనకదాస జయంతి

**అనంతపురం-నవభూమి** : భక్త కనకదాస జీవిత చరిత్ర విద్యార్థులకు ఆదర్శనీయమని జేఎనటీయూ ఇనచార్జ్ వీసీ ప్రొ ఫెసర్ సుదర్శనరావు పేర్కొన్నారు. సోమవారం జేఎనటీయూలో కనకదాస జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఇనచార్జ్ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ క్రిష్ణయ్య, ఓస్‌డీటూ వీసీ ప్రొఫెసర్ దేవన్న కనకదాస చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కనకదాస జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినందకు సీఎం చంద్రబాబు, మంత్రి సవితకు ఆర్ఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ నాగ భూషణం కృతజ్ఞతలు తెలిపారు. భక్త కనకదాస బహుజన ఆరాధ్య దైవమని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి కొనియాడారు.



## నాటు సారా తయారీదారులకు బెల్లం విక్రయిస్తే కఠిన చర్యలు...,



**కోసిగి.నవంబర్19 (నవభూమి) :** కోసిగి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిరాణి, జనరల్ స్టోర్స్ యజమానులు ఎవరైనా నాటు సారా తయారీ దారులకు బెల్లం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కోసిగి ఎక్సైజ్ సిఐ భార్గవ్ రెడ్డి తెలిపారు. జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శ్రీదేవి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు మంగళవారం నాడు కిరాణా షాపు యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారాను పూర్తిస్థాయిలో అరికట్టడంలో బాగంగా అందరి సహకారం అవసరమని కిరాణి షాపులో ఎవరైనా 5 కేజీల బెల్లం కానీ అంతకన్నా ఎక్కువకాని విక్రయించినట్లైతే వారి వివరాలు సేకరించి ఎక్సైజ్ అధికారులకు తెలియజేయాలని ఆయన తెలిపారు. అలాగే ఏదైనా కిరాణి షాపులో కానీ, జనరల్ స్టార్ లోకాని బెల్లం ఎక్కువ నిల్వ ఉన్నట్లు అయితే వారి సమాచారం తెలియజేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వివారాలు గోప్యంగా ఉంచుతామని భార్గవ రెడ్డి తెలిపారు.

## మహిళలు స్వయంగా ఎదగాలంటే..చదువు ముఖ్యం



**నవభూమి – బాపట్ల :** మహిళలు స్వయంగా ఎదగాలంటే తప్పనిసరిగా చదువు ముఖ్యమని ఏవివి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సత్యవతి తెలిపారు.బాపట్ల శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మహిళా దినోత్సవం నిర్వహించామని గ్రంథాలయ అధికారి అంగలకుదురు శివాజీ గణేషన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయంగా ఎదగాలంటే తప్పనిసరిగా చదువు అనేది ముఖ్యమన్నారు.విద్యార్థినిలు అందరూ కూడా క్లాస్ పుస్తకాలతో పాటు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను కూడా చదువుకొని ఉన్నత స్థితిలో ఉండి ఆర్థికంగా ఎదగాలన్నారు.విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించి దీనికి న్యాయ నిర్ణేతలుగా జి. వెంకటేశ్వరరావు,వెంకట్ వ్యవహరించారని శివాజీ గణేషన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్స్ ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ప్రిపరేషన్‌తో కూడిన విద్యాబోధన అందించాలి

### ఎం.ఇ.ఓ నిరంజన్

**బాపట్ల–నవభూమి:** ఉపాధ్యాయులు ప్రిపరేషన్‌తో కూడిన విద్యాబోధన విద్యార్థులకు అందించాలని బాపట్ల ఎం.ఇ.ఓ నిరంజన్ సూచించారు.మంగళవారం మండల పరిధిలోని అప్పికట్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల నిర్వహణ విద్యార్థులకు నాణ్యమైన విద్య వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన కార్యక్రమాలపై ఉపాధ్యాయులకు వివరించారు.విద్యార్థులకు లోపభూఇష్ట మైన విద్యా భోదన చేయరాదన్నారు.ఉపాధ్యాయులు బ్లాక్ బోర్డు టి.ఎల్.ఎంను ఉపయోగిస్తూ విద్యా భోదన చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.ఎ.కె.జిలాని,కాంప్లెక్స్ సెక్రటరీ మద్దాల సురేష్, సిఆర్ఎంటిటిమాణిక్యరావు,అప్పికట్ల,కె.బి పాలెం కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ లింక్ చేయాలి: పంచాయితీ ఎగ్జిక్యూటివ్



**మాడుగుల నవంబర్ 19 నవభూమి :** మాడుగుల గ్రామం లోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ లింక్ (ఎన్పిసిఐ) చేయాలి అని పంచాయితీ ఎగ్జిక్యూటివ్ మూర్తి బాబు మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ లింక్ చేయాలి అని అన్నారు.ఈ లింక్ చేయించు కోవడం వలన ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు.అలాగే బ్యాంక్ అకౌంట్ కు(ఎన్పిసిఐ) ఆధార్ లింక్ కాని వారి పేర్లను ఒక లిస్ట్ లో తయారు చేసి సంబంధిత సచివాలయాల్లో పొందుపరిచామని ఆయన తెలిపారు.కాబట్టి ప్రతి ఒక్కరు తమ బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ లింక్ చేయించుకున్న లబ్ధిదారులు సచివాలయాల్లో తెలియజేయాలనీ ఆయన తెలిపారు.

## ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వం తీసుకోవాలి

### సభ్యత్వం పొందిన వారికి పార్టీ అండగా ఉంటుంది

### టిడిపి సూర్య యూత్ నాయకులు



**కౌతాళం, నవంబర్19(నవభూమి న్యూస్) :** ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వం తీసుకోవాలని, సభ్యత్వం పొందిన వారికి పార్టీ అండగా ఉంటుందని సూర్య యూత్ సభ్యులు పేర్కొన్నారు.టీడీపీ సీనియర్ నాయకులు సి.ఉలిగయ్య ఆదేశాలు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని మ్యాలిగానూర్ గ్రామంలో నిర్వహించారు. ప్రజలకు అండగా , భరోసా గా ఉండేందుకు చెపట్టిన మహోత్తరమైన కార్యక్రమము సభ్యత్వ నమోదు కార్యక్రమం అని చెప్పారు. ఎవరైనా ఆకస్మిక మరణం చెందితే కుటుంబానికి రూ.5 లక్షలు , కుటుంబానికి వైద్య, విద్య, అరోగ్య సమస్యలపై దృష్టి పెట్టుకొని పార్టీ ఆదుకుంటుందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సామాన్య ప్రజలకు తెలియజేస్తూ ,సభ్యత్వ తీసుకొనే విధంగా సహయ పడాలని కోరారు. ఈ కార్యక్రమములో నాయకులు సి.వెంకటేష్, డి.వెంకటేష్, వెంకోబ, హనుమంత్, ఎల్లప్ప, అరె శేఖర్, మేఘనాథ్ సూర్య యూత్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాడుగులలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**మాడుగుల నవంబర్ 19 నవభూమి :** మాడుగుల మండల కేంద్రం మాడుగుల లో మంగళవారం మాజీ ప్రధాని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మాడుగుల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పడాల కొండలరావు ఆధ్వర్యం లో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఇన్చార్జి కొండల రావు మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశానికి తొలి మహిళా ప్రధాన మంత్రి గా బాధ్యతలు నిర్వర్తించారు.ఆమె ప్రధాని గా నిరు పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారన్నారు.అలాగే ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఇతర పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు




**మాడుగుల నవంబర్ 19 నవభూమి :** మాడుగుల : మండలం లోని గ్రంథాలయ వారోత్సవాలో భాగంగా మేజర్ పంచాయితీ కె.జె పురం గ్రామం లోని ప్రధాన గ్రంథాలయం లో మంగళవారం భారత దేశ మాజీ మహిళ ప్రధాని మంత్రి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రంథాలయ సహ ఉద్యోగి శృతి ఆద్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా స్థానిక లైబ్రరీ లో ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలు మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో దేశానికి తొలి మహిళ ప్రధానిగా ఇందిరా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఇక్కడి నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## మధ్యాహ్నానికే ఖాళీ

**శింగనమల–నవభూమి :** పేరుకే కమ్యూనిటీ హెల్త్ సెంటర్. దీంతో రోగులు ఇది పెద్ద ఆస్పత్రి అని చికిత్స కోసం వస్తా రు. అయితే ఇక్కడి పరిస్థితులు అంతంత మా త్రంగానే ఉన్నాయి. దీంతో రోగులకు సకాలంలో వైద్య సేవలు అందడం లేదు. వచ్చిన వారు నిరాశతో వేరొక చోటుకు వెళ్లాల్సి వస్తోంది. సోమ వారం ఆంధ్రజ్యోతి విజిట్‌లో ఈ విషయాలు బయటపడ్డాయి. శింగనమల కమ్యూనిటీ ఆసు పత్రిలో ఐదుగురు వైద్యులు విధులు నిర్వహిస్తున్నారు. వారంతా ఉదయం అంటుబాటులో ఉం డాలి. వారంతా సోమవారం ఉదయం ఆసుప త్రికి వచ్చారు. అయితే అందులో నలుగు మధ్యా హ్నం 12.30 గంటలకు వెళ్లి పోయారు. సాయంత్రం 4గంటల సమయంలో ఆ ఒక్కరు కూడా లేరు. ఆ సమయంలో మండలపరిధిలోని గురుగుంట్ల గ్రామానికి చెందిన మహిళ, నాగుల గుడ్డం తండాకు చెందిన వ్యక్తి వైద్య చికిత్సల కోసం వచ్చారు. పిల్లల వైద్యుడు కార్యాలయం లో ఉన్నారని ఆస్పత్రి సిబ్బంది చెప్పారు. అయి తే అక్కడే ఉన్న నర్సు వచ్చిన రోగులకు ఇంజ క్షన వేసి, కొన్ని మాత్రలు ఇచ్చి పంపారు. వై ద్యుడు ఎక్కడ అని సిబ్బందిని విచారించగా... సారు ఆఫీస్ పని మీద వెళ్లి పోయాడని గాబరా గాబరాగా చెప్పారు. ఇది 30 పడకల ఆసుపత్రి. సాయంత్రం, రాత్రి వైద్యులు అందుబాటు లేక పోతే ఎలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పాల కులు, అధికారులు స్పందించి రాత్రి సమయంలో నూ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరుతున్నారు.

